పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## అనుమతి ఉన్న లే అవుట్లనే కొనుగోలు చేయాలి: మంత్రి నారాయణ

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 18.** బి త్వరలోనే అప్రూవ్డ్, అనుమతి ఉన్న లేఅవుట్ల వివరాలను సంబంధిత వెబ్సైట్లో పొందుపరుస్తామని వాటినే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో నిబంధనలను ప్రజలకు అనుకూలమైన విధంగా సడలించామని వాటిని సద్వినియోగం చేసుకో వాల్సిందిగా కోరారు. గతంలో మాదిరి నిబంధనలను అతిక్రమించి లేఅవుట్లు ఇళ్ల నిర్మాణం చేపడితే చర్యలు తప్పవన్నారు.

ఇప్పటికే నిబంధనలను పాటించకుండా వేసినటువంటి వెంచర్ల విషయంలో రాబోయే రెండు నెలల్లో ప్రజలకు లేఔట్ నిర్మాణదారులకు ఇరువైపులా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి




చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలోనే అప్రూవ్డ్, నాన్ అప్రూవ్డ్ లేఅవుట్లపై యాప్ ను సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి

**ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి: హోంమంత్రి అనిత**

**చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించాలని టీటీడీ ఛైర్మన్ కు ఆహ్వానం**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 18.** తిరుమల శ్రీవారిని హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు హోంమంత్రికి స్వాగతం పలికి.. దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆశీర్వచనం చేసి.. ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. రథసప్తమి, బ్రహ్మోత్సవాల లాగే శివరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి: హోంమంత్రి అనిత**

శ్రీవారి దర్శనానంతరం చైర్మన్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో హోంమంత్రి అనిత సమావేశం అయ్యారు. తన సొంత నియోజకవర్గం పాయకరావుపేటలోని చారిత్రాత్మక ఉపమాక వెంకన్నస్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని చైర్మన్ బీఆర్ నాయుడిని హోంమంత్రి అనిత కోరారు. 2017లో ఆలయాన్ని టీటీడీకి అప్పగించినా.. ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హోంమంత్రి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ అభివృద్ధికి నాడు సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించమని టీటీడీ ఛైర్మన్‌ను కోరినట్లు హోంమంత్రి తెలిపారు. ఉపమాక క్షేత్ర అభివృద్ధి కోసం గతంలో టీటీడీ ఈవో శ్యామలరావుకు కూడా హోంంత్రి వినతి పత్రం సమర్పించారు. హోంమంత్రి అనిత విజ్ఞప్తిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉపమాక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్‌ను పిలిపించి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు. ఈ విషయాన్ని హోంమంత్రి అనిత మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఆగమశాస్త్రం మేరకు ఆలయంపై నుంచి విమానాలు వెళ్లకూడదు. తరుచుగా విమానాలు వెళ్లడంపై విచారణ జరిపిస్తున్నాం. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి అనిత తెలిపారు.

**ఉపమాక ఆలయాన్ని దర్శించాలని టీటీడీ ఛైర్మన్ ను ఆహ్వానించాం : హోంమంత్రి**

రాబోయే మార్చి 10వ తేదీన ఉపమాక వెంకన్నస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ ఆలయాన్ని సందర్శించాలని కోరారు. లక్షన్నర మందికి పైగా భక్తులు ఉత్సవాలకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపమాకలో స్వామి సన్నిధిలో 20 రోజులపాటు జరిగే జాతరలో అమ్మే మసాలదినుసుల ప్రత్యేకత గురించి టీటీడీ ఛైర్మన్ కు హోంమంత్రి వివరించారు. మసాలాదినుసులు రోజువారీ ఆహారంలో వినియోగించుకోవడం వలన అనారోగ్యం దరిచేరదని స్థానిక ప్రజల నమ్మకమని పేర్కొన్నారు. ఉపమాక



క్షేత్రంలో రాత్రులు శ్రీవారు అక్కడే సేదతీరుతారని ప్రశస్తిగా చెప్పుకుంటారన్నారు. దేశంలో ప్రతి రోజూ వెంకన్నస్వామిని అభిషేకించే ఆలయం ఉపమాక ఒక్కటే అని ఆలయ విశిష్టతను తెలిపారు. నిత్యం ఉత్తర ద్వార దర్శనం జరిగే ఆలయం కూడా ఉపమాకే అన్నారు. నారదమహాముని చేతుల మీదుగా ఆలయం ప్రారంభించబడినట్లు పురాణాలు చెబుతున్నాయని హోంమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు కూడా పాల్గొన్నారు.

# జిల్లాలో 20 సూత్రాల అమలు పటిష్టంగా నిర్వహించాలి







- **జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
- **జిల్లాలో 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ తో కలిసి అధికారులతో సమీక్ష**
- **వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను అధిగమించాలి**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప, ఫిబ్రవరి 18 :**

వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, సి. ఆదినారాయణ రెడ్డి లతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో.. 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లలో జరిగిన పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ సమీక్షలో... వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ2047 లక్ష్య సాధనలో చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న... 10 అంశాలైన 1. జీరో పావర్టీ, 2. ఎంప్లాయిమెంట్, 3. స్కిల్ %డ% హ్యూమన్ రిసోర్స్ డెవెలప్మెంట్, 4. వాటర్ సెక్యురిటీ, 5. వ్యవసాయం - అధునాతన సాంకేతికత, 6. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, 7. కాస్ట్ ఆప్టిమైజెషన్, 8. ప్రాడక్ట్ పర్ఫెక్షన్, 9. స్వచ్ఛ ఆంధ్ర, 10. డీప్ టెక్ - ఆల్ వాక్స్ ఆఫ్ లైఫ్.. అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. అంతేకాకుండా... ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, పీఎం ఆవాస్ యోజన, టీడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, గరీబ్ కళ్యాణ అన్న యోజన తదితర అంశాలపై చైర్మన్ సమగ్రంగా సమీక్షించారన్నారు.

కాగా.. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గత ఐదేళ్లలో చేపట్టిన పనులకు గాను.. సిమెంట్ కొనుగోలుపై పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించాలని.. చైర్మన్ తెలిపారన్నారు.

తాజాగా.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.. జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా... అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.

గతంలో కూడా.. "జలశక్తి అభియాన్ - క్యాచ్ ది రైన్ : 2022" అమలులో భాగంగా.. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పురోగతి ఫలితంగా.. జిల్లాలో విస్తృతంగా వాన నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాల శాతం ఆశించిన స్థాయికంటే అధిక అందుకోగలిగామన్నారు. జిల్లా అటవీశాఖ, నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న టీమ్ వర్క్ సత్ఫాలితలను అందిస్తోందన్నారు.

2018లో "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు.

జలశక్తి అభియాన్ నిర్వహణలో 2020కి గాను.. జాతీయ స్థాయిలో మన జిల్లాకు ద్వితీయ దక్కిందని, అంతేకాకుండా.. 2018లో జాతీయ మొదటి వాటర్ అవార్డుల్లో మొదటి స్థానం దక్కగా, 2019లో కూడా.. సౌత్ జోన్ విభాగంలో మొదటి స్థానం దక్కిందని గుర్తు చేశారు. అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో సబ్ కమిటీల పర్యవేక్షణ సాగుతోందన్నారు. ఆకాంక్ష జిల్లా ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు నిరంతరం జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో కృషి చేస్తోందని వివరించారు.

అన్ని అంశాల్లో కూడా.. జాతీయ స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల నిర్ణీత కాలంలోనే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధన మరింత సులువుగా మారనుందన్నారు.

లిలి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ పంటలకు విపరీతమైన పురుగుల మందులు వాడుతున్నారని.. ఆహారం విషపూరితం కాకుండా.. 20 సూత్రాల అమలులో నూతన విధానాలను అమలు చేయాలని కోరారు. అలాగే.. టిడ్కో గృహ సముదాయాలను... కొందరు కూలదోసి.. అందుకు సంబంధించిన సిమెంట్ స్టాకును కుడా దోచుకొన్నారని దానిపై విచారణ చేపట్టాలన్నారు.

లిలి మైదుకూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంక్రీట్ రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని... మరమ్మతులు చేపట్టాలని కోరారు. అధికారులు.. ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్ కు వెంటనే స్పందిస్తే.. ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం తోపాటు.. ప్రభుత్వానికి మంచి పేరు కూడా వస్తుందన్నారు.

లిలి జమ్మలమడుగు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు, పర్యాటకం ప్రధాన భూమిక పోషించనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయ సహకారాలను అందిపుచ్చుకుని అధికారులు చక్కటి ప్రణాళికలతో ముందుకెళ్లాలన్నారు.


ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ముక్కంటి సేవలో కొవ్వూరు ఎమ్మెల్యే.





**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, ఫిబ్రవరి 18.** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నెల్లూరు జిల్లా కొవ్వూరు ఎమ్మెల్యే, తితిదే పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి విచ్చేశారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం మృత్యుంజయ లింగం వద్ద ఆలయ వేదపండితులచే వేదాశ్వీరచనం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పై వామపక్ష పార్టీల కరపత్రాల పంపిణీ



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.** తిరుపతి జిల్లా గూడూరు పట్టణం టవర్ క్లాక్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సి.పి.ఎం, సి.పి.ఐ వామపక్ష నాయకుల ఆధ్వర్యంలో దేశాన్ని ,ప్రజలను కొల్లగొట్టే కేంద్ర బడ్జెట్ అంటూ ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 'కాకులను కొట్టి గద్దలకు పెట్టడం' అనేలా ఉందని విమర్శించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తాజా ఉదాహరణ అని, సామాన్యులను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు సంపదను సమర్పించుకునే బడ్జెట్ అని మండిపడ్డారు. మూడేళ్ల కాలంలో పెద్ద కార్పొరేట్ కంపెనీలు 12 లక్షల కోట్లు రూపాయలు ఎగనామం పెట్టడం జరిగిందని,ఈ నెల 20వ తేదీన పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామ పక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమ%శీ% జరుగుతుందని, ప్రజాసంఘాలు, సానుభూతిపరులు, అభిమానులు, రైతులు కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామ పక్ష నాయకులు జోగి. శివకుమార్, టి.వెంకట రామిరెడ్డి, బి.వి. రమణయ్య,యస్.సురేష్, ఎస్.కె.కాలేషా,జి.శశికుమార్, ఎంబేటి చంద్రయ్య,అడపాల ప్రసాద్,కె.డేవిడ్,బి.మోసే, డి.ప్రసన్న,బి.మహేంద్ర, ముత్యాలయ్య,ఏలీయా,సురేష్, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,
- రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి.



**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.** రాష్ట్రం లో ప్రజల జీవన ప్రమాణాలు రోజు రోజుకూ అధ్వాన్నమవుతున్నాయి. ప్రజల పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలు, కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల వల్ల గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. వచ్చి 8 నెలలు పూర్తి అయ్యాయి. సూపర్ సిక్స్ హామీల లో 90 శాతం అమలు కావడం లేదు. నెలకు రూ 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. 3 రూపాయలు ఇవ్వ లేదు. ఎప్పటినుండి ఇస్తారో కూడా చెప్పడంలేదు. తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రు 15,000 లు యిస్తామని హామీ ఇచ్చారు. 15 పైసలు కూడా ఇవ్వలేదు. తల్లులను, పిల్లలను నమ్మించి మోసగించడం భావ్యమా! అన్న దాత సుఖీ భవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రూ 20,000 లు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. 20 పైసలు కూడా ఇవ్వలేదు. అన్న దాతలను మోసగించడం న్యాయమా? 19 సంవత్సరాల నుంచి59 సంవత్సరాల వరకు ప్రతి మహిళకు ఆడ బిడ్డ నిది క్రింద రు 1,500 ఇస్తామని ప్రకటించారు. 15 పైసలు కూడా ఇవ్వలేదు. ఆడబిడ్డలను మోసగించడం ధర్మమా? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. దీని ఊసే లేదు. బీసీ,యస్సీ, ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ అన్నారు. ఉలుకు పలుకు లేదు.

ఒక వైపు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా మరొక వైపు బాదుడు కార్యక్రమం అమలు చేస్తోంది కూటమి ప్రభుత్వం..విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది. రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచింది. మద్యం ధర బాటిల్ పై రు 10 పెంచింది. త్వరలో 1 శాతం వరద సెస్ విధించ బోతోంది .యూజర్ చార్జీలు వేయ బోతోంది.

ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని,బాదుడు కార్యక్రమాన్ని విరమించు కోవాలని కూటమి ప్రభుత్వాన్ని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## "జ్ఞాన జ్యోతి" 120 రోజుల అంగన్వాడీ టీచర్లకు పునాది అభ్యసనపై శిక్షణ కార్యక్రమం..

**కలసపాడు ఫిబ్రవరి 18 పెన్ పవర్.** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మూడు నుండి ఐదు సంవత్సరాలలోపు విద్యార్థులకు, ఎలా చదువు చెప్పాలి, అని ప్రభుత్వం ఆలోచించి ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి టీచర్లకు పునాది అభ్యసనపై" జ్ఞాన జ్యోతి 120 రోజుల అంగన్వాడీ కార్యకర్తల శిక్షణ"కార్యక్రమాన్ని ఎంఈఓ పీఎం ప్రేమ సాగర్ ఆధ్వర్యంలో, సి డి పి ఓ, ఎన్. లక్ష్మి పర్యవేక్షణలో, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జె. కవిత సారధ్యంలో , అసిస్టెంట్ అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ జి. భాస్కరరావు నేతృత్వంలో డిఆర్పీలైన కే. కృష్ణారెడ్డి బి. ప్రభాకర్ ఎన్. శివారెడ్డిల విద్యా పరిజ్ఞానంతో చక్కటి విశ్లేషణతో మొదటి రోజు కార్యక్రమం ప్రారంభమైంది. మొదటగా ఈ కార్యక్రమం గురించి సిడిపిఓ, ఎన్ .లక్ష్మి మాట్లాడుతూ, చిన్నారులకు ఆట,పాటలతో విద్యను అందించడమే కాక , ఆయా కేంద్రాల్లో ప్రత్యేక సమయం తీసుకొని టిఎల్ఎం తయారుచేసి చిన్నారులకు విద్యను అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన టి ఎల్ ఎం, ను నేషనల్ టీం వచ్చి చూసి, జాతీయస్థాయి అవార్డు రిపబ్లిక్ డే 26వ తేదీన రాష్ట్రపతితో ఈ మండలము నుండి ఎంపికైన పాత రామాపురం అంగన్వాడీ కేంద్ర కార్యకర్త ,లక్ష్మీదేవి ని అభినందించారు. అనంతరం కోర్స్ డైరెక్టర్ పీ.ఎం. ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ, కలసపాడు



మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్ర కార్యకర్తలకు పి.పి.1 పి. పి.2 పాఠ్యాంశ పుస్తకాలపై ఇచ్చే శిక్షణ కార్యక్రమానికి ప్రతిరోజు క్రమము తప్పకుండా హాజరుకావాలని కోరారు. అనంతరం డిఆర్పి శివారెడ్డి మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్పీలు చెప్పే ప్రతి విషయాన్ని నోట్ చేసుకొని తదనంతరం మీ అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు తెలియ

# ఏకాత్మ అభియాన్.



























**హర్ దిల్ ధ్యాన్, హర్ దిన్ ధ్యాన్**

**కడప జిల్లాలో అంగన్వాడి సెంటర్స్**

**8 మండలాల వారీగా టీచర్ ట్రైనింగ్ .**

**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.**

మొదటి రోజు కడప జిల్లాలో 8 మండలాలలో అంగన్వాడి సెంటర్లలో మరియు ప్రాథమిక పాఠశాలలలో, మోడల్ స్కూల్స్ లో అంగన్వాడి సెంటర్స్ టీచర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్, రిలాక్సేషన్ మరియు మెడిటేషన్ అంగన్వాడి టీచర్ ట్రైనింగ్ సెంటర్ వల్లూరు నందు స్పీకర్ ఉమాదేవి, సత్సంగ్ పి గోపాల మూర్తి, సాధకులు 60 మంది మొదటి రోజు పాల్గొన్నారు. ధ్యానం వల్ల కలిగే భౌతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలను గురించి తెలియజేశారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగి మెరుగైన ఆరోగ్యాన్ని ఎలా పొందుతారో తెలిపారు. అలాగే మైదుకూర్ స్పీకర్ సురేంద్ర కే సి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో దాదాపు 50 మంది అభ్యాసిలు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ మరియు కళాశాల

డాక్టర్ ఎన్ .బీ .రామచంద్ర ఆధ్వర్యంలో 72 మంది విద్యార్థులకు మరియు ఆరు మంది స్టాప్ కు మెడిటేషన్ ఇవ్వడం జరిగినది. డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ మనసును క్రమబద్ధం చేసి మానసిక నిశ్చలత ప్రశాంతత తేలిక దనము అనుభూతి చెందుతారని,విద్యార్థులకు అసహనం అసంతృప్తి భయము ఆందోళన పెరిగిపోతాయి ఆనందకరమైన జీవితాన్ని పొంది హాయిగా నిద్రిస్తారు. ఈ కార్యక్రమంలో అంజద్ ఆలీ పాల్గొన్నారు.

చెన్నూరులో 52 మంది అభ్యసిలు ప్రిసెప్టర్ సత్యవతి మరియు వైఎస్ సుబ్రహ్మణ్యం పాల్గొని అందరికీ ధ్యానం , సత్యవతి మాట్లాడుతూ మీ దినచర్యకు బంగారం కలకుండా ఎటువంటి నియమ నిబంధన లేకుండా మీ ఇంటిలోనే కూర్చుని ప్రతిరోజు అరగంట వైపు హాయిగా ధ్యానం చేసుకోవచ్చు అని తెలియజేశారు.

తర్వాత సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సత్సంగం కార్యక్రమం జరిగినది. కమలాపురంలో 50 మంది అభ్యసిలు అంగన్వాడీ టీచర్స్ ట్రైనింగ్ లో పాల్గొని ధ్యానం వలన ఉపయోగాలు తెలుసుకున్నారు. ఉమామహేశ్వరి మాట్లాడుతూ ధ్యానం మీ ఇంటిలోనే కూర్చొని మీరు చేసుకోవచ్చు ధ్యానం వలన అనేక లాభాలు ఉన్నాయి. తర్వాత సత్ సంగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిద్ధవటం మండలంలో 50 మంది త్యాగరాజ్ మరియు రాజేశ్వరి ఆధ్వర్యంలో మెడిటేషన్ మరియు సత్సంగ కార్యక్రమము జరిగినది. దువ్వూరులో 50 మంది అంగన్వాడి టీచర్స్ జడ్పీహెచ్ఎస్ లో వాలంటర్ బి వెంకట సుబ్బారెడ్డి ప్రిన్సిపల్ కొనిరెడ్డి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడిటేషన్ క్లాసులు ఇవ్వడం జరిగినది.

ఒంటిమిట్టలో ప్రీసిప్తర్ బి. ఎన్ .గోపాలకృష్ణమూర్తి 45 మంది అంగన్వాడి సెంటర్ టీచర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సివి భాస్కర్ రెడ్డి ఎంఈఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. బి ఎన్ గోపాల కృష్ణమూర్తి మరియు సివి భాస్కర్ రెడ్డి ఎంఈఓ వెంకటసుబ్బయ్యకు హార్ట్ ఫుల్ వె పుస్తకాన్ని బహుకరించారు.

మొత్తం ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలలో ఎనిమిది వేల ప్రశిక్షకులు ఆధ్వర్యంలో రెండు కోట్ల సాధకులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇవ్వడం జరుగుతున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన యోగా కేంద్రముగా హర్ట్ ఫుల్ నెస్ సెంటర్స్, శ్రీరామచంద్రా మిషన్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మాస్టర్ మాజీ కమలేష్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ధ్యాన కేంద్రాలను

ప్రజలు విద్యార్థులు రైతులు ఉద్యోగస్తులు అందరూ కూడా సద్వినియోగ పర్చు కోవలసినదిగా అలాగే మూడు రోజులు తప్పక హాజరై పూర్తి లాభం పొందగలరని ఆశిస్తున్నాము.

## రాజంపేట మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరావు సస్పెండ్.

**అన్నమయ్య జిల్లా పెన్ పవర్ ఫిబ్రవరి 18:** అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

కొద్దిసేపటి క్రితం పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రధానంగా విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం, ప్రభుత్వ ఆదేశాలు ఖాతరు చేయకపోవడం, సానిటరీ, ప్లాన్ అప్రూవల్ లలో అవినీతి ఆరోపణలు,క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కార్యాలయానికే పరిమితం కావడం తదితర కారణాలతో నాగేశ్వరావును సస్పెండ్ చేశారు.

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం



**శ్రీ కాళహస్తి/ ఫిబ్రవరి 18 పెన్ పవర్ ప్రతినిధి**

ఈనెల 20/02/2025 గురువారం నాడు తిరుపతి జిల్లా డీసీసీ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులచే జరగబోయే నియోజకవర్గ సమావేశ ఏర్పాట్లకు సంబంధించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు మరియు కాంగ్రెస్ పార్టీ ని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకుని వెళ్లాలి భవిష్యత్తు కార్యక్రమాల్ని ఏ విధంగా రూపకల్పన చేసుకోవాలి అనే దిశగా సమాలోచనలు చేయడం జరిగినది. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వం కన్నా నేడు రాష్ట్రంలో ముందంజలో పయనిస్తుందని ఇది శుభ సూచికమని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల వలె కష్టపడి కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకొని వెళ్లవలసిందిగా కోరారు

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ బోస్ రాయల్, ఆంటోనీ, నవీన్, సమీర్, వెంకటేష్, మునిరాజా, మరియు శ్రీకాళహస్తి,రేణిగుంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు?

## ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా!






**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 18 .** ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా పేరు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది. బీజేపీ అధిష్టానం ఆమె వైపే మొగ్గు చూపుతున్నట్లుగా జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇవాళ అధికారికంగా ఈమె పేరును బీజేపీ పెద్దలు ప్రకటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రేఖ గుప్తా షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళా సీఎంలు లేరు. అందుకోసమే ఢిల్లీ పీఠంపై మహిళను కూర్చోబెట్టాలని హైకమాండ్ భావిస్తోన్నట్లు తెలుస్తోంది.

# టీడీపీ పార్టీలో మా గౌరవం మాకు ఉంది

- బలిజలకు న్యాయం జరిగింది టిడిపి ప్రభుత్వం లోనే
- టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బి హరి ప్రసాద్




**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.** ఇతర పార్టీలతో చెప్పించుకునే స్థితిలో టిడిపి బలిజలు లేరని పార్టీలో మా గౌరవం మాకు ఉందని బలిజలకు ఏదైనా మంచి జరిగిందంటే అది టిడిపి ప్రభుత్వం లో టిడిపి కార్యనిర్వా కార్యదర్శి బి హరి ప్రసాద్ అన్నారు మంగళవారం హరి టవర్స్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపిలో బలిజలకు ఏదో అన్యాయం జరుగుతుందని వైసిపి వారు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు టిడిపిలో ప్రజలకు సముచిత స్థానం ఉందని దానికి ఇటువంటి అనుమానం లేదని అన్నారు మాకు అన్యాయం జరిగితే పోరాడి సాధించుకుంటామని వైసిపి ప్రభుత్వంలో బలిజలకు న్యాయం జరిగిందో లేదో వైసీపీ బలిజ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు కడపలో 50 డివిజన్ ఉంటే ఒక్క కార్పొరేటర్ అభ్యర్థి అయిన ప్రకటించారా బలిజ భవన్ కు స్థలం కేటాయిస్తామని కేటాయించారా తెలుగు దేశం ప్రభుత్వంలో బలిజలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి లోన్లు ఇస్తున్నామని ఏనాడైనా వైసీపీ ప్రభుత్వంలో బలిజలను పట్టించుకున్నారా చెప్పాలన్నారు ఏమి సాధించుకునేది లేక విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు నాగరాజు పాల్గొన్నారు

# రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేక కార్యదర్శి

**అజయ్ జైన్ గండికోటలో**







**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.** ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా.. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి లతో కలిసి గండికోట పర్యాటక కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్

లి గండికోట పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా.. అక్కడ చేపట్టాల్సిన నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, సంబందిత అధికారులతో చర్చించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్

లి పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా.. మొదటగా... ఒబేరాయ్ స్టార్ హెూటల్ నిర్మించే ప్రాంతాన్ని, గండికోట రిజర్వాయర్ బ్యాక్ వాటర్, గార్జ, గార్జ వ్యూ పాయింట్, అడ్వెంచర్ ప్రాంతంలో రోప్ వే నిర్మాణం చేపట్టే ప్రాంతం, గ్లాస్ బ్రిడ్జ నిర్మించనున్న ప్రాంతం, మాధవరాయస్వామి గుడి, గండికోట లోని దాన్యాగారం, సన్ సెట్ పాయింట్ తదితర ప్రాంతాలను సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్

లి గండికోట పర్యాటక ప్రాంతాలను తిలకించి ఆనందం వ్యక్తం చేస్తూ.. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా.. ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి.. ఇక్కడ వనరులు పుష్కలంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్

లి గండికోట పర్యాటక అభివృద్ధిలో భాగంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తో చర్చించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్

లి లిఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ తోపాటు పాల్గొన్న.. స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, టూరిజం అధికారి సురేష్ కుమార్ తదితరులు

# శ్రీ కాళహస్తీశ్వర బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలన

**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 18 పెన్ పవర్ ప్రతినిధి**



శ్రీకాళహస్ర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగునున్నాయి సంబంధిత ఏర్పాట్లను దేవదాయ ధర్మదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వినయ్ చంద్ ఎండోమెంట్ కమిషనర్ తిరుపతి ఆర్ జె సి పరిశీలించారు జూలైలను పరిశీలించి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ సిబ్బందికి తగు సూచనలు చేశారు ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు

# సెంట్రల్ యూనివర్సిటీలో ... " సెంట్ " సెంట్" కు సమస్యలే





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్. ఫిబ్రవరి 18.**
అనంతపురం జిల్లా,శింగనమల నియోజకవర్గం జంతలూరు:
సెంట్రల్ వర్సిటీలో మరోసారి ఉద్రిక్తత.
లేడీస్ హాస్టల్ ఘటనపై విద్యార్థినుల ఆందోళన.
వీసీ కారును అడ్డుకున్న విద్యార్థినులు.
వారంలోపు సమస్య పరిష్కరిస్తానన్న వీసీ.
సమస్యను పరిష్కరించేవరకు కది లేదన్న విద్యార్థులు.
విద్యార్థినులను అడ్డుకున్న పోలీసులు.
వేరే కారులో వెళ్లిపోయిన యూనివర్సిటీ వీసీ.
విద్యార్థులు ఆగ్రహం.
నిన్నటి రోజున అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ఘటనపై జిల్లా కలెక్టర్ వినోద్ సమీక్ష.
విద్యార్థినుల ప్రధాన సమస్యలపై చర్చించిన కలెక్టర్.
సీసీ కెమెరాలు ఉన్నా పని చేయకపోవడం వల్లే ఇలా జరుగుతోందని విద్యార్థినుల ఆందోళన.
ఆహారం, మౌలిక వసతులు, జనరేటర్, కరెంట్ సమస్య ఉందంటూ ఫిర్యాదులు.
ఇప్పటికే యూనివర్సిటీని సందర్శించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి.
సమీక్ష సమావేశం తరువాత మరో సారి వీసీనీ అడ్డుకున్న విద్యార్థులు.
ఆ " బాత్రూమ్ బుచోళ్ళు " ఎవరు, వారి పై ఎందుకు ఇంత వరకు చర్యలు తీసుకోలేదు అంటు విద్యార్థులు స్లొగన్స్.

# "సాంఘిక సంక్షేమ హాస్టల్ ల తనిఖీ"









**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా, గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి గారి సూచనల మేరకు గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కడప నగరం శంకరాపురం లో గల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ ఫర్ గర్ల్స్ హాస్టల్, శంకరాపురం లో గల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ నెంబర్ 2, కడప నగరం మద్రాస్ రోడ్ నందు గల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నెంబర్ 3, కడప నగరం మరియాపురం నందుగల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ నెంబర్ 2, కడప నగరం ప్రకాష్ నగర్ నందుగల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లను తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వంటశాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూమ్ను, పరిసరాలను, టాయిలెట్స్ లను మొదలగు వాటిని పరిశీలించడం జరిగినది, తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతి సదుపాయాలను మరియు భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలను వివరించారు,
ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, వార్డెన్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# అతివేగంతో అనర్థం -కాలువలోకి పల్టీ కొట్టిన ద్విచక్ర వాహనం



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18**
వాహనాలను అతి వేగంగా నడుపుండడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఎంత మొత్తుకుంటున్నా హెల్మెట్లు ధరించకుండా వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారు.ఇలాంటి సంఘటన గూడూరు పట్టణం లోని టి.టి.డి కళ్యాణ మండపం రోడ్డు లో మంగళవారం జరిగినది. అతివేగంగా వాహనం నడుపుతూ ఒక యువకుడు వాహనం అదుపుతప్పడంతో
రోడ్డు పక్క కాలువలోకి దూసుకెళ్ళింది. వాహనం నడుపుతున్న ద్విచక్ర వాహనదారుడికి గాయాలు కావడంతో స్థానికులు కోర్టు సెంటర్ లోని సిద్ధార్థ హాస్పిటల్ లో చేర్చారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న కోవూరు ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 18 పెన్ పవర్ ప్రతి నిధి** శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బాపిరెడ్డి సాధార స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసునాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# ఖాజీపేటఎమ్మార్వో ను కలిసిన ముక్తి హ్యూమన్ రైట్స్ చైర్మన్ కృష్ణారెడ్డి







**నూతన సంవత్సర డైరీ అందజేత**

**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.** ఖాజీపేట ఎమ్మార్వోను మర్యాద పూర్వకంగా కలిసిన ముక్తి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి నూతన సంవత్సర డైరీని ఎమ్మార్వో గారికి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రైతులు విన్నవించుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారు, వారిని గౌరవించి వారి యొక్క సమస్యలను వింటూ త్వరితగతిన పరిష్కరించే విధముగా ఏర్పాటు చేయాలని కోరారు.
దేశవ్యాప్తంగా ఏకాత్మ అభియాన్, హర్ దిల్ ధ్యాన్, హర్ దిల్ ధ్యాన్ కార్యక్రమములను కడప జిల్లాలో అన్ని మండలాలలో ప్రతి ఉద్యోగికి ఒత్తిడిని తగ్గించే విధంగా మెడిటేషన్ ట్రైనింగ్ సెంటర్స్ ఫ్రీ డేస్ ప్రోగ్రామ్స్ ఉచితంగా కల్పిస్తున్నామని అందులో భాగంగా అంగన్వాడీ టీచర్లకు మెడిటేషన్ త్రీ డేస్ ప్రోగ్రామ్స్ కల్పిస్తున్నామని తెలియజేశారు. తర్వాత సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ధ్యానం వలన కలిగే భౌతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు అనేకం ఉన్నాయని తెలియజేశారు.
యానం మనసును క్రమబద్ధం చేసి మానసిక నిశ్చలత ప్రశాంతత తేలిక దినము అనుభూతి చెందుతారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగి మెరుగైన ఆరోగ్యాన్ని పొందుతారని ఆయన తెలియజేశారు. ఉద్యోగులకు ఆత్మవిశ్వాసం పెంపొందించి మీ వ్యక్తిగత ప్రతిభ సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి అని మీ దినచర్యకు భంగం కలగకుండా ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా మీ ఇంటిలోనే కూర్చొని ప్రతిరోజు అరగంటసేపు హాయిగా ధ్యానం చేసుకోవచ్చు అని, ఈ మూడు రోజుల మెడిటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఉద్యోగస్తులందరూ సద్వినియోగం చేసుకొని ఉచిత ధ్యాన శిక్షణ శిబిరాన్ని ప్రపంచవ్యాప్తంగా అందిస్తున్న హార్ట్ ఫుల్ నేస్ సంస్థ మరియు శ్రీరామచంద్ర మిషన్ సమర్పించు అందరికీ ధ్యానం సద్వినియోగపర్చుకోగలరని కొనియాడారు.

# యోగివేమన విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య పణితి ప్రకాష్ బాబు

**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.** యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు
యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు నియమితులయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఫణితి ప్రకాష్ బాబు ను వైవీయూ వీసీగా
నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి
జి ఓ ఎం ఎస్ నెంబర్ 6 ను మంగళవారం విడుదల చేసింది.
1987-1992 వరకు
హైదరాబాద్ లోని
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, రీసెర్చ్ ఫెలో గా పరిశోధన పూర్తిచేశారు.
1992-1996 వరకు
తిరుపతిజి
ఎస్వీ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీ లెక్చరర్ గా పనిచేశారు. 1996-2000 సంవత్సరం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ యానిమల్ సైన్సెస్
లెక్చరర్ గా,
, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (2006 వరకు),
ఏపీ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (2010), ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరోసైన్సెస్, లక్నో (2008) ఫెలో గా పనిచేశారు.
2001-2006 వరకు
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ యానిమల్ సైన్సెస్,
రీడర్ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత ఇదే శాఖలో ప్రొఫెసర్ గాఉన్నారు.

పలు ప్రతిష్టాత్మకమైన సంస్థలకు నేతృత్వం వహించారు. అందులో వైస్ ప్రెసిడెంట్ సొసైటీ ఫర్ న్యూరోకెమిస్ట్రీ, ఇండియా




(ఎస్.ఎన్.సి.ఐ) (2012-2013).
సెక్రటరీ, ఆసియా పసిఫిక్ సొసైటీ ఫర్ న్యూరోకెమిస్ట్రీ (ఎపీఎస్ఎన్), సింగపూర్, (2006-2010).
కౌన్సిల్ సభ్యుడు 2010-2014. జనరల్ సెక్రటరీ: సొసైటీ ఫర్ న్యూరోకెమిస్ట్రీ, ఇండియా (ఎస్ఎన్సీఐ) (2006-2011).
న్యూరోసైన్సెస్, న్యూరోడెజెనరేటివ్ వ్యాధులపై ఈయన పరిశోధనలు చేశారు.
పలు ప్రతిష్టాత్మకమైన
అవార్డులు ఫెలోషిప్‌లు అందుకున్నారు. అందులో

బి.పి.పాండే స్మారక ప్రసంగ పురస్కారం, ఇండియన్ సొసైటీ ఫర్ పారాసిటాలజీ, (2009), తులసాబాయి సోమాని ఎడ్యుకేషనల్. ట్రస్ట్ అవార్డు, ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరోసైన్స్ (2002)బీ యంగ్ సైంటిస్ట్ ప్రాజెక్ట్ అవార్డ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (1996), బయోటెక్నాలజీ ఓవర్సీస్ ఫెలో, యు.కె (2007)బీ డీఎస్టీ-డి.ఎ.ఎ.డి ఫెలో, యూనివర్శిటీ ఆఫ్ హైడెల్‌బర్గ్, జర్మనీ (2006-08)బీ ఎస్టిఏ-ఫెలో, జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పొరేషన్ (1999-01), బాయ్‌స్కాస్ట్-ఫెలో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (1998) ఉన్నాయి.
వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ వివిధ విశ్వవిద్యాలయాలు , కళాశాలల విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వారికి శిక్షణలు ఇవ్వడం , సమాజంలోని అట్టడుగు స్థాయిలో, ముఖ్యంగా గ్రామీణ విద్యార్థుల లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడంలో కృషిసల్పారు.
మంది డాక్టరల్ విద్యార్థులకు మరియు 4 పోస్ట్-డాక్టోరల్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశాడు మరియు ప్రస్తుతం 8 పీహెచ్డీ పరిశోధకులకు మార్గనిర్దేశం చేశారు. నఇద్దరు పోస్ట్-డాక్టోరల్ విద్యార్థులు. అతను పీర్-రివ్యూడ్ జర్నల్స్‌లో 110 కంటే ఎక్కువ పరిశోధనా కథనాలను ప్రచురించాడు, 150 కంటే ఎక్కువ జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో తన పరిశోధనను సమర్పించారు. జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అనేక సమావేశాలను నిర్వహించారు.
వైవియు కు నూతన ఉపకులపతి నియామకమైనట్లు సమాచారం అందగానే అధ్యాపకులు, స్కాలర్లు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది స్వాగతం పలకనున్నారు.
2024 వ సంవత్సరం జులై 19వ తేదీన ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా విధుల్లో చేరిన ఆచార్య కె.కృష్ణారెడ్డి నూతన ఉపకుల పతి ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు
బాధ్యతలు అప్పగించనున్నారు.
- డా.పి. సరిత సంచాలకులు, ప్రజా సంబంధాల విభాగం

యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

# రామకృష్ణ పరమహంస ధ్యాన్.



**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 18.**
ధ్యానం వలన కలిగే భౌతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు అనేకం ఉన్నాయి.
మనసును క్రమబద్ధం చేసి మానసిక నిశ్చలత ప్రశాంతత తేలిక ధనము అనుభూతి చెందుతారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగి మెరుగైన ఆరోగ్యాన్ని పొందుతారు.
అసహనం అసంతృప్తి భయము ఆందోళన కరిగిపోతాయి. ఆనందకరమైన జీవితాన్ని పొంది హాయిగా నిద్రిస్తారు.
మీలో ఆత్మవిశ్వాసం సంపాదించి మీ వ్యక్తిగత ప్రతిభా సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి.
ఇంటిలో వృద్ధులే ..గౌతమ బుద్ధులు
వదిలెయ్‌జి
ఒకటికి రెండుసార్లు వివరించిన తర్వాత కూడా ఎవరికీ అర్థం కాకపోతే, అవతలి వ్యక్తికి వివరించడం
వదిలెయ్‌జి
పిల్లలు ఎదిగినప్పుడు, వారు వారి స్వంత నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెడతారు, వారి వెనుకాలా పడడం
వదిలెయ్‌జి
కొంతమంది వ్యక్తులతో మన ఆలోచనలు కలుస్తాయి. ఒకరిద్దరితో కనెక్ట్ కాకపోతే, అటువంటి వాళ్లను
వదిలెయ్‌జి
ఒక వయస్సు తర్వాత, ఎవరూ మిమ్మల్ని పట్టించుకోకపోతే లేదా మీ వెనుక ఎవరైనా మీ గురించి తప్పుగా మాట్లాడుతుంటే, దానిని మనసులో పెట్టుకోకుండా
వదిలెయ్‌జి
మనచేతుల్లో ఏమీ లేదు, మీరు ఈ అనుభవాన్ని పొందినప్పుడు, భవిష్యత్తు గురించి ఆందోళన చెందడం
వదిలెయ్‌జి
మనలోని కోరికకు, మన సామర్థ్యానికి చాలా తేడా ఉంటే, నీ గురించి నువ్వే ఎక్కువ ఆశించడం
వదిలెయ్‌జి
ప్రతి ఒక్కరి జీవితం భిన్నంగా ఉంటుంది. అంతెందుకు, ఓ మనిషి ఎత్తు, రంగు మొదలుకొని అన్నీ భిన్నంగా ఉంటాయి కాబట్టి సరిపోల్చడం
వదిలెయ్‌జి
నేను మంచి స్నేహితుడిగా కనిపిస్తే సరేసరి, లేదంటే నన్ను కూడా
వదిలెయ్‌జి
వృద్ధాప్యంలో జీవితాన్ని ఆస్వాదించండి, రోజువారీ పేరుకుపోయిన ఖర్చుల గురించి చింతించడం
వదిలెయ్‌జి
మీకు ఈ సందేశం నచ్చితే సరి. ఒకవేళ మీకు నచ్చకపోతే, సీరియస్ గా తీసుకోకుండా
వదిలెయ్....
ప్రియ మిత్రమా

వృద్ధుడు వ్యర్థుడు కాదు
ఇంటికి ఈశ్వరుడు
మూలన పడేస్తే వృద్ధుడు వ్యర్థుడు
ముంగిట్లో కూచోబెడితే ఇంటిని కాచే ఈశ్వరుడు...
లిబతుకుబాటలో గతుకుల్ని ముందుగా హెచ్చరించి.
కాపాడే సిద్ధుడు వృద్ధుడు...లి లివృద్ధులు సారథులైతే యువకులు విజయులౌతారు... అనుభవాల గనులు...
ఆపాత బంగారాలు...లి
వదిలేస్తే వృద్ధుడు మంచానికి బద్ధుడు...
లిచేయూతనిస్తే ప్రతి వృద్ధుడు
ఓ బుద్ధుడు..లి
నిర్లక్ష్యంగా చూస్తే కేవలం మూడుకాళ్ల ముసలివాడు..
తగిన గుర్తింపునిస్తే విజయాన్నిచ్చే త్రివిక్రముడు...
లిఒకనాటి బాలుడే ఈనాటి వృద్ధుడు...
తనను పట్టించుకోకున్నా,
నువ్వు పచ్చగా ఉండాలని తపించే ఉదాత్తుడు వృద్ధుడు...లి
లిపలకరిస్తే చాలు పాలకడలిలా పొంగులు వారే పసివాడు వృద్ధుడు...
వృద్ధుడంటే పైపైన చూస్తే జుట్టు తెల్లబడిన ఫలిత కేశాలవాడు...
అంతర్గతంగా తలపండిన పండితుడు...లి
వృద్ధుడు వ్యర్థుడు కాదు... ఇంటికి ఈశ్వరుడు...
వృద్ధులకు గౌరవం ఇద్దాం
లిమన గౌరవం పెంచుకుందాం
మేము అరవై లో ఇరవై.
పచ్చగా మెరిసే పండుటాకులమే గాని
చప్పుడు చేసే ఎండుటాకులం కాదు
కలలు పండినా పండకపోయినా
మేము తలలు పండిన తిమ్మరుసులం
కొరవడింది కంటి చూపు గాని
మందగించలేదు ముందు చూపు
అలసిపోయింది దేహమే గాని
మనసుకు లేనే లేదు సందేహం
ఎగిరి అంబరాన్ని అందుకోకున్నా
ఈ భూమికి కాబోము భారం
అరవై లో ఇరవై కాకున్నా
అందని ద్రాక్ష కై అర్రులు చాచం
కుందేళ్ళమై పరుగులు తీయకున్నా
తాబేళ్లమై గెలుపు బాట చూపగలం
చెడుగుడు కూతల సత్తా లేకున్నా
చదరంగపు ఎత్తులు నేర్పగలం
సమయం ఎంతో మాకు లేకున్నా
సమయమంతా మీకు సమర్పిస్తాం
అనుకోకుంటే అధిక ప్రసంగం
అనుభవ సారం పంచుకుంటాం
వాడిపోయే పూవులమైనా
సౌరభాలు వెదజల్లుతాం
రాలిపోయే తారలమైనా
కాంతి పుంజాలు వెదజల్లుతాము.

# పోలీస్ స్టేషన్లో మంచు మనోజ్...

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 18.** తిరుపతి భాకరాపేట పీఎస్‌లో హైడ్రామా..
రాత్రి ఓ రిసార్ట్‌లో మంచు మనోజ్ బస భాకరాపేట పోలీసులు గొడవ, పీఎస్ వద్ద మనోజ్ నిరసన.
తిరుపతిలోని ఇంట్లో ఉన్న మంచు మనోజ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భాకరాపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.
కుటుంబ వివాదంలోమోహన్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగానే అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది.





## మామిడి రైతులను ముంచిన మంచు






**గోపాలపురం పెన్ పవర్ ఫిబ్రవరి 18:** వాతావరణంలో మార్పుల కారణంగా ఇటీవల కురుస్తున్న దట్టమైన మంచు మామిడి తోటలకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల ఎన్నడూ లేని విధంగా అప్పుడప్పుడు మంచు భారీ స్థాయిలో దట్టంగా పడుతుంది. పగలు పది పదకొండు గంటల వరకు మంచు కురుస్తూనే ఉంటుంది. దీంతో పూతతో ఉన్న మామిడి చెట్లు మొత్తం పాడైపోయాయి. మంచు కారణంగా పూత మొత్తం మాడిపోతుంది. అసలే మామిడి పంట ఏడాదికి ఒక్కసారి మాత్రమే వస్తుంది. వాతావరణం మనుకూలిస్తే కాయలు కాస్తాయి. లేదంటే చెట్లు పూతే పుయ్యవు. కాసిన కాయలు చేతికి వస్తాయని నమ్మకం సైతం ఉండదు. వేసవిలో వచ్చే ఈదురు గాలులు వర్షం కారణంగా కాయలు రాలిపోయే అవకాశం ఎక్కువగా ఉంది. ఇటువంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతూ ఉండడంతో రైతులు మామిడి చెట్లను నరికి వేసి వర్జినియా పొగాకు పంటకు ఇంధనం గా వాడుతున్నారు. ఇలా ప్రతిఏటా వందలాది ఎకరాల్లోని మామిడి చెట్లు బలైపోతున్నాయి. మెట్ట ప్రాంతంలో అక్కడక్కడ మామిడి చెట్లు తోటలు ఉన్నాయంటే ఇటువంటి మంచి కారణంగా పూత ఎండిపోయి కాపు లేకుండా పోతున్నాయి. మామిడి చెట్ల పరిస్థితిని చూసి నిరాశ చెందుతున్న రైతాంగం వాటిని నరికి వేస్తున్నారు. దీంతో ప్రతియటా మామిడి చెట్లు అంతరించిపోతున్నాయి. వాతావరణం అనుకూలిస్తే అన్ని పంటలు సక్రమంగా పండుతాయి. వాతావరణం అనుకూలించాలంటే పచ్చని చెట్లు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఏజెన్సీలో అడవి రాజుల బాబు పండుగలు

**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :** ఏజెన్సీలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే పండుగలలో అడవి రాజులు బాబు( లవ కుశలు ) పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఏజెన్సీలో అడవి రాజుల పండుగలను ఆది,మంగళ,గురు, శుక్ర వారాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే అడవిలో,చెట్టు, చేమల్లో తిరిగే తమను ఏ విధమైన ఆపదలు రాకుండా కాసి, కాపాడాలని, గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగ నిర్వహిస్తూ ఉంటారు. గతంలో గ్రామం అంతా ఒకే దగ్గర చేసే ఈ పండుగను, ప్రస్తుతం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎవరి చేలల్లో వారే చేసుకోవడం పరిపాటిగా మారింది. అడవి రాజులుగా భావించి విల్లంబులు, ధూప, దీప,నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకుంటారు. అడవి రాజుల బాబు పండుగలలో మందు, ముక్క ప్రధాన భూమిక పోషిస్తాయి. గతంలో ఈ పండుగను మగవారే నిర్వహించేవారు, మారుతున్న కాలానుగుణంగా మహిళలు కూడా పాల్గొంటున్నారు. శివరాత్రి రాకముందే రాజుల బాబు పండుగ నిర్వహించడం ఏజెన్సీలో ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు అంటున్నారు.



## అఖండ బిల్వ కవనంలో ఈత చెట్లు శోభ -మహాశివరాత్రి స్పెషల్



**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 18 పెన్ పవర్ ప్రతినిధి**
ప్రముఖ రాహు - కేతు నివారణ క్షేత్రంగా, దక్షిణ కైలాసంగా, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అఖండ వనంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఈత చెట్లతో కొత్త శోభ సంతరించుకుంది. వాస్తవానికి పరమశివుని భక్తితో పూజించి బిల్వపత్రంతో స్వామివారిని అర్చిస్తే, పూజిస్తే సకల దోషాలు నివృత్తి అవ్వడమే కాకుండా కోరిన కోరికలు తీరుతాయని శివపురాణం ద్వారా తెలుస్తోంది. ఒకనాడు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల అంతా కూడా బిల్వ చెట్లతో నిండి ఉండడంతో శ్రీకాళహస్తికి అఖండ బిల్వకవనం అనే పేరు కూడా ప్రాచుర్యంలో ఉండేది. అయితే నేడు పాలకులు, ఆలయ అధికారుల దూర దృష్టితో మహాశివరాత్రి ఏర్పాటలో భాగంగా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఈత చెట్లు నాటడం కొత్త శోభను సంతరించుకుంది. దీన్ని బట్టి చూస్తే శ్రీకాళహస్తిలోని అఖండ బిల్వకావనం కాస్త ఈత చెట్లవనంగా ప్రసిద్ధి చెందే అవకాశం ఉంది. అంతే కాకుండా బిల్వకా వనం వల్ల ఆధ్యాత్మిక శోభ వస్తే ఈత చెట్లుతో పర్యాటక శోభ శ్రీకాళహస్తికి వచ్చింది